# ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తా

**మందాల శ్రావణి హరీష్ సర్పంచ్ పత్తిపాక,**

**సామాన్యుడి అస్త్రం ధర్మారం :** పత్తిపాక లోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలల అభివృద్ధి, విద్యార్థుల సంఖ్య పెంచుట, సదుపాయాలు కల్పించతో బాటు పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తానని ధర్మారం మండలం పత్తిపాక గ్రామ సర్పంచ్ మాందాల శ్రావణి హరీష్ అన్నారు .గురువారం మధ్యాహ్నం స్థానిక ఉన్నత పాఠశాల ఆవరణలో నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ పాలకవర్గానికి మరియు గ్రామపంచాయతీ సిబ్బందికి ప్రాథమిక,ఉన్నత పాఠశాలల ఆద్వర్యంలో ఏర్పాటుచేసిన సన్మాన మహోత్సవ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల కోరిక మేరకు స్టేజి నిర్మాణం కోసం, రక్షిత మంచి నీటి కల్పన కోసం, ఆట స్థలం ఏర్పాటు చేయడం కోసం కృషి చేస్తానని అన్నారు. రాబోయే కాలంలో పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచడానికి తగిన చేయూత అందిస్తానని అన్నారు, ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయుల బృందం కొత్తగా ఎన్నికైన వార్డ్ మెంబర్లను, ఉప సర్పంచ్, సర్పంచ్,పంచాయతీ కార్యదర్శి, గ్రామపంచాయతీ సిబ్బందిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విద్యార్థుల నృత్య ప్రదర్శనలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మాందల శ్రావణి హరీష్, ఉపసర్పంచ్ పూసాల మల్లేశం, పంచాయతీ కార్యదర్శి తాళ్ల కిరణ్, ఉన్నత, ప్రాథమిక ,పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సిహెచ్. సరిత, నూతి మల్లన్న, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ ఏలేటి



పద్మ లచ్చిరెడ్డి, వార్డు మెంబర్లు ఏదుల్ల అంజయ్య, కాంపెల్లి కొమురయ్య, గాజుల మునీందర్, జిల్లాల కాంతా రాజు, ఎల్మ దాసరి అంజమ్మ, కర్నే నరేష్, రేషవేణి మహేష్ , పురోహితులు విజయగిరి బ్రహ్మచారి, ఉపాధ్యాయులు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 31వసారి రక్తదానం చేసి సేవా దాతృత్వానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచిన సీఐ సుధాకర్

**వృత్తి ధర్మంతో పాటు మానవత్వాన్ని మేళవిస్తూ అనేక ప్రాణాలకు ఊపిరి పోస్తున్న పోలీస్ అధికారి**



**సామాన్యుడి అస్త్రం అల్లూరి:** సేవే పరమ ధర్మంగా భావిస్తూ, తన రక్తంతోనే ప్రాణాలకు భరోసా ఇస్తున్న ఆదర్శ పోలీస్ అధికారి సీఐ సుధాకర్ మరోసారి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా జీకే వీధి మండలం పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న సుధాకర్, నూతన సంవత్సర సందర్భంగా 31వ సారి స్వచ్ఛందంగా రక్తదానం చేసి ప్రశంసల వర్షం కురిపించారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి, 90 రోజులు పూర్తి అయిన వెంటనే స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంక్‌లో రక్తదానం చేస్తూ అనేకమంది ప్రాణాలను కాపాడుతున్న సీఐ సుధాకర్, పోలీస్ శాఖలోనే కాక సమాజంలోనూ ఆదర్శంగా నిలుస్తున్నారు. వృత్తి పరమైన బాధ్యతలతో పాటు సేవా భావాన్ని మేళవిస్తూ, ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి తన రక్తాన్ని అందించి మానవత్వానికి అర్థం చెబుతున్నారు. సీఐ సుధాకర్ సేవలను గుర్తించిన గిరిజన ప్రజలు, రెడ్ క్రాస్ సొసైటీ కార్యవర్గ సభ్యులు ఆయనకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఏజెన్సీ ప్రాంతంలో పనిచేస్తున్న పోలీస్ శాఖతో పాటు ఇతర ప్రభుత్వ శాఖల అధికారులు కూడా తమ ఉద్యోగ విధులతో పాటు ప్రజా సేవ, ప్రజా ఆరోగ్యానికి పెద్దపీట వేయాలన్న సందేశాన్ని సీఐ సుధాకర్ రక్తదానంతో బలంగా చాటారని వారు పేర్కొన్నారు. సీఐ సుధాకర్‌ను స్ఫూర్తిగా తీసుకుని యువతతో పాటు అధికారులు కూడా స్వచ్ఛంద రక్తదానానికి ముందుకు రావాలని పలువురు ఆకాంక్షించారు. నూతన సంవత్సరాన్ని మానవ సేవతో ప్రారంభించిన సీఐ సుధాకర్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ, ఆయన సేవా దృక్పథం మరెందరికో ప్రేరణగా నిలవాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఎమ్మెల్యే కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఉల్లెంగుల సందీప్



**సామాన్యుడి అస్త్రం జనగామ** ఈరోజు జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి ని జనగామ ఎమ్మెల్ క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన జనగామ పట్టణ బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు ఉల్లెంగుల సందీప్

# ప్రజల ప్రేమకు ప్రతిరూపంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు

**అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగంకు ఘనంగా శు భాకాంక్షలు**

**సామాన్యుడి అస్త్రం అల్లూరి :** కొత్త ఏడాది వేళ అరకు లో ప్రజల ప్రేమ, పార్టీ ఐక్యతకు అద్దం పడుతూ వైసీపీ అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం కి నూతన సంవత్సర శుభాకాంక్షలు ఘనంగా నిర్వహించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రజా ప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద శుభాకాంక్షలు తెలిపారు. అరకు లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఆ రోజు ఉత్సాహం, ఆనందం, ఆత్మీయతతో కళకళలాడింది. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు ఎమ్మెల్యేను కలిసి పుష్పగుచ్చాలు అందజేసి కొత్త ఏడాది ప్రజలకు శాంతి, సుభిక్షత, అభివృద్ధి తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రజల ఆశలే తన బలమన్న ఎమ్మెల్యే ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం మాట్లాడుతూడ అరకు నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదాలు, అభిమానమే తన రాజకీయ జీవితానికి మూలాధారమని అన్నారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధి, పేదల సంక్షేమం, మౌలిక వసతుల బలోపేతమే తన



ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. కొత్త సంవత్సరంలో ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు చేరేలా అంకితభావంతో పనిచేస్తానని భరోసా ఇచ్చారు. ఐక్యతకు నిదర్శనంగా శుభాకాంక్షల కార్యక్రమం ఈ శుభాకాంక్షల కార్యక్రమం పార్టీ ఐక్యతను, నాయకులుప్రజల మధ్య ఉన్న అనుబంధాన్ని మరోసారి స్పష్టంగా చాటింది. స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులు, యువ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని కొత్త ఏడాది సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారు. అరకు అభివృద్ధిపై విశ్వాసం కొత్త ఏడాది ప్రారంభంలోనే జరిగిన ఈ కార్యక్రమం అరకు నియోజకవర్గ అభివృద్ధిపై ప్రజల్లో విశ్వాసాన్ని మరింత బలపరిచింది. ప్రజల ఆశయాలకు అనుగుణంగా నాయకత్వం కొనసాగుతుందన్న నమ్మకాన్ని ఈ వేడుకలు ప్రతిబింబించాయి.

# ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజుకు నూతన సంవత్సర శుభాకాంక్షల వెల్లువ

**పాడేరులో క్యాంప్ కార్యాలయానికి తరలివచ్చిన ప్రజా ప్రతినిధులు, నాయకులు, అభిమానులు**

**సామాన్యుడి అస్త్రం అల్లూరి:** నూతన సంవత్సర శుభ సందర్భంగా పాడేరు జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం సందడిగా మారింది. శాసన సభ్యులు, వైఎస్ఆర్సిపి అల్లూరి జిల్లా అధ్యక్షుడు మత్స్యరాస విశ్వేశ్వర రాజును కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడానికి వివిధ వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ సందర్భంగా పలు రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గిరిజన ఉద్యోగఉపాధ్యాయ సంఘాల నాయకులు, వివిధ ప్రజా సంఘాల ప్రతినిధులు, మీడియా మిత్రులు, అభిమానులు, కార్మికులు, కుటుంబ సభ్యులు, స్నేహితులు, శ్రేయభిలాసులు మర్యాదపూర్వకంగా కలుసుకుని పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలతో ఆత్మీయంగా మమేకమైన విశ్వేశ్వర రాజు ప్రతి ఒక్కరితో స్నేహపూర్వకంగా పలకరిస్తూ నూతన సంవత్సర శు భాకాంక్షలు స్వీకరించారు. జిల్లాభివృద్ధి, గిరిజన



సంక్షేమం, ప్రజాసేవ పట్ల తన నిబద్ధతను కొనసాగిస్తానని ఈ సందర్భంగా తెలిపారు. పాడేరు నియోజకవర్గ అభివృద్ధి దిశగా కొత్త ఏడాది మరింత ప్రగతిశీలంగా సాగుతుందనే ఆశాభావాన్ని నాయకులు, కార్యకర్తలు వ్యక్తం చేశారు. ప్రజల మద్దతే తన బలమని, ప్రజా సమస్యల పరిష్కారమే తన లక్ష్యమని విశ్వేశ్వర రాజు పేర్కొన్నారు. నూతన సంవత్సర వేళ క్యాంప్ కార్యాలయం ప్రజల సందడి, శుభాకాంక్షలతో ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగింది.

# జనగామ అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ


**దేవసాని రమేష్ పుట్టినరోజు సందర్భంగా**

**సామాన్యుడి అస్త్రం జనగామ** దేవసాని రమేష్ పుట్టినరోజు సందర్భంగా కాముని జయ రమేష్ మరియు దేవసాని రాజ నరసింహ జనగామ జిల్లా ఏరియా ఆసుపత్రికి వైద్యం కోసం ప్రజలకు మహా అన్నసమర్పణ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు జరిపించారు ఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ ప్రధాన కార్యదర్శి వంగ భీమ్ రాజు మాట్లాడుతూ ఈరోజు పుట్టినరోజు జరుపుకుంటున్న దేవసాని రమేష్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు అమ్మ ఫౌండేషన్ టీం తరపున యువతకు స్ఫూర్తిదాయకంగా ప్రతి ఒక్కరు పుట్టినరోజు పెళ్లి రోజు వేడుక సందర్భంగా ఆకలితో ఉన్నవారికి ఒక పూట ఆకలిని తీర్చాలని భారత దేశంలో ఆకలి చావులు లేకుండా నియంత్రణ లక్ష్యంగా భాగస్వాములు కావాలని ప్రజలకు యువతకు పిలుపునిచ్చారు ఈ సేవా కార్యక్రమంలో ఎర్రవెల్లి దివ్య, అమ్మ ఫౌండేషన్ వైస్



ప్రెసిడెంట్ కొయ్యడ రవి, పందుగ నరేష్, ఎండి అఫ్రోజు, పల్లె హరీష్ ,పల్లే నిరంజన్, గోల్కొండ శ్రీను, కొయ్యడ విశ్వ, కొయ్యడ సూర్యతేజ, తదితరులు పాల్గొన్నారు

## హైదరాబాద్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్, వోడితల ప్రణవ్‌కు నూతన సంవత్సర శు భాకాంక్షలు



**అస్త్రం హుజురాబాద్:** ఈరోజు హైదరాబాద్‌లో గౌరవనీయులు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి శ్రీ వోడితల ప్రణవ్ బాబు ని దేశిని కోటి మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రితో పాటు నియోజకవర్గ ఇన్‌చార్జితో స్నేహపూర్వకంగా మాట్లాడిన దేశిని కోటి, ప్రజాసేవకు మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ములుగురి సదన్న, ఎర్రం సతీష్ రెడ్డి, బొంగోని వీరన్న, మర్రి రాంరెడ్డి, పంజాల అజయ్, పాతకాల అనిల్, రాజేశ్వరరావు తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు

## హిమ్మత్‌నగర్‌లో మ్యాక్ సమ్మయ్యకు ఘన నివాళులు



**అస్త్రం హుజురాబాద్ :** అంతిమ యాత్రలో పాల్గొన్న బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ వీణవంక మండలం హిమ్మత్‌నగర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సింగిల్ విండో చైర్మన్ మ్యాక్ సమ్మయ్య గారి మృతి పార్టీకి తీరని లోటని బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సోమవారం హిమ్మత్‌నగర్ గ్రామంలో నిర్వహించిన మ్యాక్ సమ్మయ్య అంత్యక్రియలకు హాజరైన గెల్లు శ్రీనివాస్ యాదవ్ ఆయన భౌతికకాయానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అంతిమ యాత్రలో పాల్గొని, కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా గెల్లు శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూడ మ్యాక్ సమ్మయ్య గారు ప్రజా సమస్యలపై ఎల్లప్పుడూ స్పందిస్తూ, రైతాంగం, పేదల సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేశారని కొనియాడారు. పార్టీ బలోపేతానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన మరణం బీఆర్ఎస్ కుటుంబానికి తీరని లోటని పేర్కొన్నారు. మ్యాక్ సమ్మయ్య సింగిల్ విండో చైర్మన్‌గా ఉన్న సమయంలో రైతులకు అనేక సేవలు అందించారని, గ్రామ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించారని నేతలు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని నివాళులు అర్పించారు

## జమ్మికుంట సుందరీకరణలో రాజకీయ జోక్యం



**సామాన్యుడి అస్త్రం హుజురాబాద్ :** కొత్తపెల్లి చౌరస్తా పనుల్లో నిబంధనలకు తూట్లు జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో చేపడుతున్న కొత్తపెల్లి చౌరస్తా సుందరీకరణ పనుల్లో రాజకీయ నేతల జోక్యం మితిమీరిందని స్థానికులు తీవ్రంగా ఆరోపిస్తున్నారు. నిబంధనల ప్రకారం రోడ్డు మధ్య నుంచి 50 అడుగుల దూరంలో బదిలీ డ్రైనేజీ పనులు చేపట్టాల్సి ఉండగా, అధికారుల నిర్లక్ష్యం మరియు రాజకీయ ఒత్తిడితో ఆ నిబంధనలు పూర్తిగా పక్కనపెట్టారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రధాన రహదారి వెంట అనుమతులు లేని షెడ్లు, ఆక్రమణలను తొలగించకుండా కాపాడేందుకు డ్రైనేజీ కాలువ నిర్మాణాన్ని కావాలనే వంకరగా మారుస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ విధంగా పనులు చేపడితే భవిష్యత్తులో వర్షాకాలంలో నీరు నిలిచిపోయే ప్రమాదం ఉందని, ప్రజల భద్రతను పణంగా పెట్టి రాజకీయ లాభాల కోసం సుందరీకరణ పేరుతో అక్రమాలకు తెరలేపుతున్నారని మండిపడుతున్నారు. తక్షణమే అధికారులు స్పందించి నిబంధనల ప్రకారమే పనులు చేపట్టాలని, అక్రమ షెడ్లను తొలగించి ప్రజలకు న్యాయం చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## జనగామ అమ్మ క్యాంటీన్



**సామాన్యుడి అస్త్రం జనగామ** జనగామ మండల పరిషత్ సహాయక ఇంజనీర్ బచ్చు శ్రీనివాసులు కృష్ణవేణి పెళ్లి రోజు సందర్భంగా కుమారుడు కోడలు ప్రణీత్ కుమార్ సుమలత వంశీకృష్ణ లిఖిత , శ్రీమన్నారాయణ శ్రీదేవి జనగామ మాతా శిశు ఆసుపత్రి వద్ద మాతృమూర్తులకు వైద్యం కోసం వచ్చిన ప్రజలకు మహా అన్న సమర్పణ చేసి ఘనంగా పెళ్లిరోజు వేడుకలు జరిపించారు ఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ ప్రధాన కార్యదర్శి వంగ భీమ్ రాజ్ మాట్లాడుతూ ఈరోజు పెళ్లిరోజు జరుపుకుంటున్న బచ్చు శ్రీనివాసులు కృష్ణవేణి పెళ్లి రోజు శు భాకాంక్షలు తెలియజేసిన అమ్మ ఫౌండేషన్ టీం జనగామ ఫౌండేషన్ ఆలోచన ఆశయంలో భారతదేశంలో ఆకలి చావులు లేకుండా నియంత్రణె లక్ష్యంగా ప్రతి ఒక్కరు సామాజిక సేవా కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ప్రజలకు యువతకు పిలుపునిచ్చారు ఈసేవ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ కొయ్యడ రవి, పందుగ నరేష్, ఎండి అఫ్రోజు, పల్లె హరీష్ ,పల్లే నిరంజన్, గోల్కొండ శ్రీను, కొయ్యడ విశ్వ, కొయ్యడ సూర్యతేజ, తదితరులు పాల్గొన్నారు

# చిన్నపెండ్యాల్ గ్రామంలో ఘనంగా హ్యాపీ న్యూ ఇయర్ క్రైస్తవ ప్రార్థనా కార్యక్రమం

**సర్పంచ్ ఫెబా తిరుపతి, అంబేడ్కర్ సంఘాల అధ్యక్షుడు ఇల్లందుల సుదర్శన్ పాల్గొన్నారు**


**సామాన్యుడి అస్త్రం జనగామ** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని చిన్నపెండ్యాల్ గ్రామంలో క్రైస్తవ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన హ్యాపీ న్యూ ఇయర్ క్రైస్తవ ప్రార్థనా కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగింది. గ్రామంలోని చర్చిలో జరిగిన ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో క్రైస్తవ విశ్వాసులు, గ్రామ పెద్దలు హాజరయ్యారు ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ ఫెబా తిరుపతి, అలాగే అంబేడ్కర్ ఇల్లందుల సుదర్శన్ తో పాటు 12వ వార్డు మెంబర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ ఇల్లందుల సుదర్శన్ మాట్లాడుతూ, గ్రామ ప్రజలందరికీ మీకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను. యువతి యువకులు తల్లిదండ్రులను గౌరవిస్తూ ఒక లక్ష్యంతో ఎదగాలి. మా నాన్న ఆశయంతోనే నేను ఈ స్థాయికి చేరుకుని ఎ1 క్లాస్ కాంట్రాక్టర్ గా నిలబడ్డాను" అని అన్నారు. అంతేకాకుండా గ్రామంలో కుల, మతాలకు అతీతంగా ఐక్యత ఉండాలని, ప్రతి ఒక్కరూ జవాబుదారీతనంతో పనిచేయాలని సూచించారు. గ్రామ ప్రజల కోరికలను నెరవేర్చేందుకు నేను ఎల్లప్పుడూ ముందుంటాను. గ్రామ ప్రజలు తల ఎత్తుకునేలా పనులు చేస్తానని ఈ సందర్భంగా హామీ ఇస్తున్నాను. నేను ఈ రోజు ఇక్కడ నిలబడి మాట్లాడగలుగుతున్నానంటే అది దేవుని ఆశీర్వాదమే" అని పేర్కొంటూ గ్రామ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ ఫెబా తిరుపతి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, నూతన సంవత్సరం గ్రామ ప్రజలందరికీ శాంతి, ఆరోగ్యం, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు. అన్ని మతాల మధ్య ఐక్యత, సోదరభావం మరింత బలపడాలని ఆమె తెలిపారు. చర్చ్ పాస్టర్ నూతన సంవత్సర సందేశం ఇస్తూ, గ్రామ ప్రజలందరికీ శాంతి, ఆరోగ్యం, సుఖసంతోషాలు కలగాలని ప్రార్థించారు. కార్యక్రమంలో బైబిల్ పఠనం, ప్రత్యేక ప్రార్థనలు, ఆరాధనా గీతాలు నిర్వహించారు. ఈ



కార్యక్రమంలో మహిళలు, యువత, చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమం శాంతియుతంగా ముగిసింది.

## మ్మెల్యే. పల్లా రాజేశ్వర్ రెడ్డి కి

**నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన సర్పంచ్ చిన్నబోయిన రేఖ రాజు**



**సామాన్యుడి అస్త్రం జనగామ** జనగామ అభివృద్ధి ప్రదాత మన జనగామ ఎమ్మెల్యే. పల్లా రాజేశ్వర్ రెడ్డి ని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన పెంబర్తి గ్రామ నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచ్ చిన్నబోయిన రేఖరాజు

## కంబాల శ్రీనివాసరావు నూతన సంవత్సర శుభాకాంక్షలు వెల్లువ



**సామాన్యుడి అస్త్రం గోకవరం.** నూతన సంవత్సర సందర్భంగా విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన, అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు నూతన సంవత్సర శుభాకాంక్షలు, అభినందనలు, వెల్లువెత్తాయి. గోకవరం సీఎండీ కార్యాలయానికి రంపచోడవరం, జగ్గంపేట, రాజానగరం, రాజమహేంద్రవరం, కాకినాడ, నియోజక వర్గాల నుంచి ప్రజలు, బీజేపీ, జనసేన, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, యూటీఎఫ్ సభ్యులు, ఆర్యవైశ్య సంఘం, నాయిని బ్రాహ్మణ సంఘం నాయకులు, దళిత సంఘం నాయకులు, ఎలక్ట్రికల్, ఆటో, లారీ, యూనియన్ సభ్యులు, పలు మహిళా సంఘం నాయకులు, పంచాయతీ సిబ్బంది, అన్ని వర్గాల నుంచి ప్రజలు కంబాల శ్రీనివాసరావు వద్దకు వచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు..

## కంబాల శ్రీనివాసరావు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఖండవల్లి లక్ష్మి



**సామాన్యుడి అస్త్రం తూర్పుగోదావరి జిల్లా** విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సి ఆఫ్ ఇండియా ఆంధ్ర, తెలంగాణ మహిళా చైర్మన్, టిడిపి జిల్లా ఎస్సీ సెల్ సెక్రెటరీ, ఆల్ ఇండియా షెడ్యూల్ కులాల సొసైటీ రాష్ట్ర మహిళా ప్రెసిడెంట్ డాక్టర్ ఖండవల్లి లక్ష్మీ, పలువురు మహిళా నాయకులు గోకవరం తంటికొండ రోడ్డులోని సీఎండీ కార్యాలయం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రజాసమస్యలు పరిష్కారం కమ్యూనిస్టులతో

**జడ్పీటీసీ ,ఎంపీటీసీ ఎన్నికలలో సిపిఎం పార్టీ అభ్యర్థులకు అండగా ఉండాలి**

**సామాన్యుడి అస్త్రం జనగామ** చిల్పూర్ మండలంలోని లింగంపల్లి గ్రామ సిపిఎం పార్టీ సమావేశం గ్రామ కార్యదర్శి ఆవుల ప్రభాకర్ అధ్యక్షతన జరిగిందిదఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఎం పార్టీ చిల్పూర్ మండల కార్యదర్శి సాదం రమేష్ పాల్గొని మాట్లాడుతూ మండలంలో ఉన్న రైతుల, కార్మికుల, సమస్యలపై ఎల్లప్పుడు అండగా ఉండి పోరాటాలు చేసి ప్రజల సమస్యలు పరిష్కారం చేసేది భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) సి పి ఎం పార్టీ మండలం లో అనేక సమస్యలపైన ఉద్యమం చేస్తూ ప్రజలలో ఉంటుంది. ఈ సందర్బంగా పార్టీ కార్యకర్తలు పార్టీ సభ్యత్వం రినివల్ చేసుకున్నారు. 2005 సంవత్సరంలో అప్పటి కాంగ్రెస్ పార్టీ యుపిఏ 1 కేంద్ర ప్రభుత్వంలో ఆనాడు కమ్యూనిస్టు పార్టీల మద్దతో ఉండాగా గ్రామాలలో భూములు లేని నీరుపేదలకు పనులు లేక పస్తులు ఉన్నారు అని వారికీ పని కల్పించడం కోసం మాత్మ గాంధీ జాతీయ గ్రామీణ కమ్యూనిస్టులు ప్రతిపదించిగా కాంగ్రెస్ తీర్మానం చేసీనది అట్టి ఉపాధి హామీ పథకం వలన దేశావ్యాప్తంగా వలసలు అపి భూములు లేని పేదప్రజలకు పనికల్పించిన పరిస్థితిలో ఇప్పుడు కేంద్రంలో ఉన్న బీజేపీ పార్టీ ఉపాధి



హామీ పేరు మర్చి కూలీల కడుపులు కొట్టాలనే ఉద్దేశ్యంతో ఉపాధి హామీని రోజు రోజుకు ఇంత తగ్గించి పూర్తిగా తీసేవేయుటకు బీజేపీ పార్టీ పునుకున్నది కాబట్టి మండలంలోని ప్రజలు సిపిఎం పార్టీ నిర్వహించే కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని అలాగే రేపు జరుగబోయే జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలలో సిపిఎం పార్టీ అభ్యర్థులకు మద్దత్ ఇవ్వాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల కమీటి సభ్యులు అపారదాపు రాజు, కృష్ణాజిగూడెం గ్రామ వార్డు మెంబర్ ఊరడి బుచ్చిరాజ్, పురామని శ్రవణ్ కుమార్, పురామని లింగయ్య, కర్రె నాగరాజులు పాల్గొన్నారు

## ఘనంగా న్యూ ఇయర్ వేడుకలు



**సామాన్యుడి అస్త్రం సిద్దిపేట :** గజ్వేల్ పట్టణాలలో అబున్డెంట్ హోలీ లైఫ్ మినిస్ట్రీస్ లో ఘనంగా న్యూ ఇయర్ వేడుకలు జరిగాయి ఈ సందర్భంగా పాస్టర్ ప్రశాంత్ పాల్ మాట్లాడుతూ ప్రజలందరికీ నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు ప్రజలందరూ సంతోషంగా ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. మీ కలలను సాకారం చేసుకోవాలని. రానున్న రోజుల్లో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆయన కోరారు . ఈ కార్యక్రమంలో భాగంగా ప్రమోద్ నరేష్ సందీప్ ప్రవీణ్ స్టీఫెన్ లాజర్ ప్రతాప్ అశోక్ రమేష్ రవి ఒనెసిమ్ సంపత్ సతీష్ మార్క్ మాథ్యూ రాజు శ్రీనివాస్ సుధాకర్ వీరేశం తదితరులు పాల్గొన్నారు

## స్పందన అనాధ శరణాలయంలో నూతన సంవత్సర వేడుకలు



**సామాన్యుడి అస్త్రం హుజురాబాద్ :** సాయినాథ్ యూత్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు జమ్మికుంట పట్టణంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని శ్రీ సాయినాథ్ యూత్ ఆధ్వర్యంలో కొత్తపల్లి స్పందన అనాధ శరణాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా అనాధ పిల్లలతో కలిసి కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పిల్లలకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. అలాగే పిల్లల విద్యాభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని బుక్స్, పెన్నులు అందజేయడంతో పాటు శరణాలయానికి 25 కేజీల బియ్యాన్ని విరాళంగా అందజేశారు. ఈ సేవా కార్యక్రమం పిల్లల్లో ఆనందాన్ని నింపిందని శరణాలయ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా సాయినాథ్ యూత్ అధ్యక్షుడు రాజేష్ మాట్లాడుతూ, నూతన సంవత్సరం సందర్భంగా ప్రతి ఒక్కరూ సంతోషంగా, ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. స్పందన అనాధ శరణాలయంలో ప్రతి నూతన సంవత్సరం రోజున పిల్లలతో కలిసి వేడుకలు నిర్వహిస్తూ, చదువుకు అవసరమైన సామగ్రిని అందజేస్తున్నామని చెప్పారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయినాథ్ యూత్ ఉపాధ్యక్షుడు బోరాల గోపి, ప్రధాన కార్యదర్శి బలబత్తుల శ్రీకాంత్, కోశాధికారి ఆకుల సురేష్, టి. రాజేష్, శ్రీనాథ్, వెంకటేష్, సునీల్, సిరి, గుత్తికొండ శ్రీధర్‌తో పాటు యూత్ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు

## రహదారి భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత



**సామాన్యుడి అస్త్రం హుజురాబాద్ :** హుజురాబాద్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కంచి వేణు రోడ్డు ప్రమాదాలను నివారించాలంటే ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నియమాలను తెలుసుకుని, తప్పనిసరిగా పాటించాల్సిన అవసరం ఉందని హుజురాబాద్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కంచి వేణు అన్నారు. హుజురాబాద్ లారీ అసోసియేషన్ కార్యాలయంలో నిర్వహించిన రహదారి భద్రత, ట్రాఫిక్ నియమాలపై అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రోడ్లపై వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను ఖచ్చితంగా పాటిస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని పేర్కొన్నారు. వాహనదారులు బయటకు వెళ్లేటప్పుడు తమ కోసం కుటుంబ సభ్యులు వెయ్యి కళ్లతో ఎదురుచూస్తుంటారన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ప్రమాదాల్లో కుటుంబ పెద్దను కోల్పోతే ఆ కుటుంబం మొత్తం రోడ్డున పడే పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లు నడిపేవారు సీటు బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు. అతివేగం అనర్థదాయకమని, మద్యం సేవించి వాహనం నడపవద్దని హెచ్చరించారు. మొబైల్ ఫోన్‌లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం ప్రాణాంతకమని తెలిపారు. అధిక వేగంతో వాహనాలు నడపడం వల్లే ఎక్కువ శాతం రోడ్డు ప్రమాదాలు జరుగుతూ ప్రాణనష్టం సంభవిస్తున్నదన్నారు. రోడ్లపై వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించి, ఇతరులకు ఇబ్బంది కలగకుండా జాగ్రత్తగా వాహనాలు నడపాలని సూచించారు. రహదారి భద్రతపై ప్రజలకు పూర్తిస్థాయి అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని చెప్పారు. ప్రత్యేక అవగాహన కార్యక్రమాల ద్వారా రోడ్డు భద్రతపై ప్రజలను చైతన్యపరుస్తామని వివరించారు. ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరవేసే ఆటోలు, జీపులు, ఇతర ప్రైవేటు రవాణా వాహనాలు నిర్ణీత పరిమితికి మించి ప్రయాణికులను తీసుకెళ్లకూడదన్నారు. ప్రమాదాలను నియంత్రించేందుకు నిరంతరం వాహన తనిఖీలు చేపడుతున్నామని, మద్యం సేవించి వాహనాలు నడిపేవారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ట్రాఫిక్ నియమాలు పాటిస్తే ప్రమాదాలకు అవకాశం ఉండదన్నారు. ప్రధాన సూచనలు: హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి సీటు బెల్ట్ పెట్టుకోవాలి మొబైల్ ఫోన్ వాడరాదు మద్యం సేవించి వాహనం నడపకూడదు అతివేగాన్ని నివారించాలి ట్రాఫిక్ సంకేతాలు, నియమాలు తప్పనిసరిగా పాటించాలి ఈ కార్యక్రమంలో రవాణా శాఖ సిబ్బంది ట్రాన్స్‌పోర్ట్ కానిస్టేబుల్ కత్తుల నాగరాజు, హోంగార్డ్ బుర్ర సురేష్, లారీ అసోసియేషన్ ఓనర్లు, డ్రైవర్లు పాల్గొన్నారు

## ప్రజల భాగ్య సామ్యంతో జిల్లా అభివృద్ధికి అధికారులు పునారంకితం కావాలి .

**జిల్లా ఇంచార్జి జాయింట్ కలెక్టర్ తిరుమణి శ్రీపూజా.**



**సామాన్యుడి అస్త్రం అల్లూరి :** జిల్లా అభివృద్ధికి ప్రజలతో కలిసి అధికారులు, సిబ్బంది పునరంకితం కావాలని జిల్లా ఇంచార్జి జాయింట్ కలెక్టర్, వై సిటీ ప్రాజెక్టు అధికారి తిరుమణి శ్రీపూజా పిలుపునిచ్చారు. గురువారం ఉదయం తన క్యాంప్ కార్యాలయంలో సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ సిబ్బంది తో కలిసి కేక్ కట్ చేసి నూతన సంవత్సరాన్ని (2026) ఆహ్వానించిన నేపథ్యంలో జిల్లాలలోని వివిధ శాఖల అధికారులు, సిబ్బంది జాయింట్ కలెక్టర్ తన క్యాంప్ కార్యాలయం లో పుష్ప గుచ్చలను అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రతి ఒక్క పేద కుటుంబానికి చేరే విధంగా అన్ని శాఖాల సమన్వయంతో కృషి చేయాలని సూచించారు. ఇందుకు ప్రజా ప్రతినిధుల సలహాలు, సూచనలతో ప్రభుత్వ అభివృద్ధి పథకాలు అమలుకు కృషి చేస్తూ, ప్రజా సమస్యలు పరిష్కారానికి అందరు కలిసికట్టుగా పని చేయాలని కోరారు. ఇంచార్జి జాయింట్ కలెక్టర్, ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి వారికి పుష్పగుచ్ఛాం మిచ్చి కలసిన నూతన సంవత్సర శుభాకాంక్షలు, అభినందనలు తెలిపిన వారిలో స్థానిక ప్రజా ప్రతినిధులు,ఇంచార్జి డిఆర్ఓ అంబేద్కర్ , ఇంచార్జి ఆర్డిఓ, డిప్యూటీ కలెక్టర్ లోకేశ్వరరావు, ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి, పరిపాలన అధికారి, సిబ్బంది,జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ సిబ్బంది, రెవిన్యూ పరిపాలనాధికారి, వారి సిబ్బంది, గిరిజన సంక్షేమ ఉపాధ్యాయులు ఉపాధ్యాయుల సంఘలు, గిరిజన సంక్షేమ ఉప సంచాలకులు, ఫారెస్ట్,పోలీస్ వ్యవసాయ, ఉద్యానవన, సెరికల్చర్, కాఫీ శాఖ అధికారులు వారి సిబ్బంది, జిల్లా పంచాయతి అధికారి, వారి సిబ్బంది, డిఆర్డిఎ పిడి, వారి సిబ్బంది, వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు వారి సిబ్బంది, జిల్లా విశ్యశాఖాదికారి వారి సిబ్బంది, పలువురు పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

